# MR - 1

## సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - ఎ & బి

తరగతి : 6 ] (గరిష్ఠ మార్కులు : 80) [ సమయం : 2.45 ని॥లు

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో రెండు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.

మార్కులు : 60 ] పార్ట్ - ఎ [సమయం : 2.00 గం॥

## I. అవగాహన - ప్రతిస్పందన : (24 మార్కులు)

1. అ) ఈ క్రింది గేయాన్ని చదివి భావం రాయండి. $1 \times 8 = 8$

అమ్మ హృది అనురాగము, ది
వ్యమ్మ భవ్యము యోగము
అమ్మ చల్లని కరములు దా
నమ్మునకు ఆకరములు
అమ్మ చరణ తలమ్ములు క్షే
మమ్ము పండు పొలమ్ములు

(లేదా)

పన్నెండు దేశాలు పండుచున్నా గాని
పట్టెడన్నమె లోపమండీ
ఉప్పుముట్టుకుంటే దోషమండీ
నోట మట్టిగొట్టి పోతాడండీ
అయ్యో ! కుక్కలతో పోరాడి కూడా తినమంటాడు
మాకొద్దీ తెల్ల దొరతనము, దేవ
మాకొద్దీ తెల్ల దొరతనము

[ Turn Over

**అ) ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × 1 = 4**

పూర్ణయ్యని బావగాడంటారు అందరూ !

బావగాడు లేక పోతే సరదాలేదు, సంబరము లేదు. పెళ్ళిగాని, పేరంటంగాని వంట హంగంతా బావగాడే..వంటవాళ్ళని కూర్చోనిచ్చేవాడు కాదు. నించోనిచ్చేవాడు కాదు. పరుగులు పెట్టించేవాడు. ఇక తినేవాళ్ళకి భోజనం మీద తప్ప వేరే ధ్యాస రానిచ్చేవాడు కాదు.

ఒక సారి వనసంతర్పణ పెట్టుకున్నారు. జనం అంతా మామిడి తోపులో చేరారు. చాపలు పరచి పిచ్చాపాటి మాట్లాడుకునేవారు కొందరు. గాడిపొయ్యి తవ్వించాడో లేదో బావగాడు జనం మధ్యకు పరుగెత్తుకొచ్చాడు. " అందరూ వినండర్రా" అని పెద్దగా గావుకేక పెట్టి మాటలు మానిపించాడు. " వంటకాలు ఇలా తయారు చేయిస్తున్నాను" అంటూ లిస్టు చదివాడు.

**ప్రశ్నలు :**

2. వనసంతర్పణ ఎక్కడ ఏర్పాటు చేశారు ?
3. బావగాడు తినేవాళ్ళకి ధ్యాసంత ఎక్కడ ఉండే విధంగా చేసేవాడు ?
4. బావగాడు జనం మధ్యకు ఎందుకు పరుగెత్తుకొచ్చారు
5. బావగాడు అని ఎవరిని పిలుస్తారు ?

**ఇ) ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **4 × 1 = 4**

వెంగమాంబ సాహిత్యంలో అన్ని ప్రక్రియల్లోనూ రచనలు చేసింది. ఆమె యక్షగాన రచనలో సిద్ధహస్తురాలు. కవులందరిలో ఎక్కువ యక్షగానాలు రచించిన ఘనత వెంగమాంబదే. తాళ్ళపాక అన్నమయ్యలాగ రాగాలు చెప్పడమేకాక, తన కీర్తనలన్నింటికి ఏ తాళం వాడాలో కూడా చెప్పింది. అన్నమయ్యలాగా చక్కని తెలుగు పలుకుబళ్ళను ఉపయోగించింది. చలివేంద్రాలు, అన్నసత్రాలు ఏర్పాటుచేసింది. నృసింహజయంతి ఉత్సవాలు జరిపింది. 'అష్టఘంటాలు' అనే పేరుతో ఎనిమిది మంది రాతగాళ్ళను నియమించి, తన గ్రంథాలకు ప్రతులు రాయించి, అడిగిన వాళ్ళకు ఇచ్చేది. ఆ విధంగా వేంగమాంబ రచనలు దేశంలో అన్ని ప్రాంతాల వారికి పరిచయం అయ్యాయి.

తానేమి చదువుకోలేదని వినయంగా 'రాజయోగసారము','భాగవతము' ద్విపద కావ్యాల్లో ఆమె చెప్పుకుంది.

**ప్రశ్నలు :**

6. వెంగమాంబ ఏ రచనల్లో సిద్ధహస్తురాలు ?
7. నృసింహ జయంతి ఉత్సవాలు జరిపింది ఎవరు ?
8. వెంగమాంబ చదువుకోలేదని ఏ కావ్యాల్లో చెప్పుకుంది ?
9. పై గద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

**[ Contd... 3rd**

ఈ) ఈ క్రింది గేయాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

ధనము కోసము వాడు దారి చేసికోని
కల్లు సారాయమ్ముతాడు.
మాదు మూటాముల్లెలు దోచినాడు
అలి మెళ్లో పుస్తెలు తెంచుతాడు
మాదు కళ్ళల్లో దుమ్మేసి కాటికి దరిచేసాడు

10. ధనం కోసం ఏమి చేస్తున్నారు ?
11. కళ్ళల్లో దుమ్మేసి ఎక్కడికి పంపుతున్నారు ?
12. తెల్ల దొరలు ఏమి దోచుకుంటున్నారు ?
13. పై గేయం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.?

ఉ) ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 4 × 1 = 4

వేరు పురుగుచేరి వృక్షంబు చెరచును
చీడపురుగు చేరి చెట్టు చెరచు
కుత్సితుండు చేరి గుణవంతు చెరచురా
విశ్వదాభిరామ వినురవేమ..

ప్రశ్నలు :

14. గుణవంతుడిని ఎవరు చెడగొడతారు ?
15. చీడపురుగు ఏమి చేస్తుంది ?
16. ఈ పద్యానికి మకుటం ఏమిటి ?
17. పై పద్యం ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత : (36 మార్కులు)

అ) ఈ క్రింది వానిలో లఘు ప్రశ్నలకు 4 లేదా 5 వాక్యాలలో జవాబులు రాయండి. 2 × 2 = 4

18. సమయస్ఫూర్తి పాఠ్యభాగ కవి గురించి రాయండి.
19. వనసంతర్పణలో పూర్ణయ్య తృప్తికి కారణమేమిటి ?

ఆ) ఈ క్రింది వ్యాసరూప ప్రశ్నలకు 8 లేదా 10 వాక్యాలలో జవాబులు రాయండి. 4 × 8 = 32

20. అమ్మ ఒడి గేయం ద్వారా అమ్మ గొప్పతనం తెలుసుకున్నారు కదా! నాన్న గొప్పతనం రాయండి ?

(లేదా)

[ Turn Over

బానిసతనం అంటే ఎవరూ ఇష్టపడరు. అందరూ స్వేచ్ఛను కోరుకుంటారు ఎందుకు ?

21. "తృప్తి" కథలో పూర్ణయ్య పాత్ర ద్వారా మీరు తెలుసుకున్న విషయాలు ఏమిటి ?

(లేదా)

ఎలుక తెలివి తేటల గురించి మీరేమనుకుంటున్నారో రాయండి ?

22. పింగళి వెంకయ్య గారి గురించి మీ సొంతమాటల్లో రాయండి.

(లేదా)

జాతీయ ప్రతిజ్ఞ నిర్మాత పైడిమర్రి వెంకట సుబ్బారావు గారి గురించి రాయండి.

23. సుభాషితాలలోని పద్యాల ఆధారంగా మీరు నేర్చుకున్న మంచి గుణాలు రాయండి.

(లేదా)

బడిలో చదువుకున్న ఆనాటి పిల్లల పరిస్థితి ఎలా ఉండేది ? ఈనాటి పరిస్థితి ఎలా ఉంది మీరు గమనించిన తేడాలు ఏమిటి ?

# MR - 1 A

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2022 - 2023

## ప్రథమ భాష - తెలుగు

## పార్టు - బి

తరగతి : 6 ] [illegible] (గరిష్ఠ మార్కులు : 20) [ సమయం : 30 ని॥లు

| విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | వ్యక్తీకరణ - సృజనాత్మకత | భాషాంశాలు | మొత్తం | గ్రేడు |
|---|---|---|---|---|---|
| ప్రశ్నల సంఖ్య | 1 - 17 | 18 - 23 | 24 - 43 | | |
| కేటాయించిన మార్కులు | 24 | 36 | 20 | 80 | |
| పొందిన మార్కులు | | | | | |

విద్యార్థి పేరు : [illegible] ........ క్రమ సంఖ్య : 23

విద్యార్థులకు సూచనలు :

1. ఇవ్వబడిన ప్రశ్నలకు తగిన సమాధానములు బ్రాకెట్లలో గుర్తించండి.
2. (పార్ట్-బి) కి సంబంధించిన సమాధానాలు ఈ ప్రశ్నపత్రం నందే రాసి (పార్ట్-ఎ) సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.

III. భాషాంశాలు : (20 మార్కులు)

గీత గీసిన పదాలకు సరైన జవాబులు బ్రాకెట్లలో గుర్తించండి. 20 × 1 = 20

24. చిలుక <u>ప్రాణభీతి</u> తో గజగజలాడింది (అర్థాన్ని గుర్తించండి) [ 23 ]

ఎ) ప్రాణహాని బి) ప్రాణ భయం సి) ప్రాణంపైప్రేమ డి) పాప భయం

25. విద్యార్థులు <u>సదాలోచనలు</u> చేయాలి (అర్థాన్ని గుర్తించండి) [ ]

ఎ) చెడ్డ ఆలోచన బి) దూరఆలోచన
సి) దుష్ట ఆలోచనలు డి) మంచి ఆలోచనలు

26. <u>తరువుల</u> రక్షణ మనందరి బాధ్యత (సమానార్థక పదాలు గుర్తించండి) [ ]

ఎ) చెట్టు, కొండ బి) వృక్షం, చెట్టు
సి) పొద, గుబురు డి) అడవి, భూమి

[ Turn Over

27. <u>భాస్కరుడు</u> తూర్పున ఉదయిస్తాడు. లోకానికి వెలుగునిచ్చేవాడు <u>రవి.</u> [ ]
(సమానార్థక పదాలు గుర్తించండి)

ఎ) సూర్యుడు
బి) చంద్రుడు
సి) భూమి
డి) ఆకాశం

28. ఇతరుల పట్ల <u>మర్యాద</u>గా ప్రవర్తించాలి (వ్యతిరేక పదాన్ని గుర్తించండి) [ ]

ఎ) మంచి బి) చెడు సి) బుద్ధి డి) అమర్యాద

29. మనిషికి కష్టంతో పాటు <u>అదృష్టం</u> కూడా తోడు ఉండాలి. [ ]
(వ్యతిరేక పదాన్ని గుర్తించండి)

ఎ) దృష్టం బి) స్పష్టం సి) కష్టం డి) దురదృష్టం

30. నాకు సమయస్ఫూర్తి <u>కథ</u> చాలా ఇష్టం (వికృతి పదాన్ని గుర్తించండి) [ ]

ఎ) కద
బి) కన
సి) కత
డి) కర

31. మానవులకు <u>ఓగిరం</u> చాలా ముఖ్యం (ప్రకృతి పదాన్ని గుర్తించండి) [ ]

ఎ) ఆహారం
బి) ఓదనం
సి) విహారం
డి) భోజనం

32. <u>సుందరాచారి</u> చిత్తూరు జిల్లాలో జన్మించారు (భాషాభాగాన్ని గుర్తించండి) [ ]

ఎ) క్రియ
బి) విశేషణం
సి) నామవాచకం
డి) సర్వనామం

33. లింగ వచన విభక్తులచే మారని పదాన్ని ఏమంటారు [ ]

ఎ) విశేషణం
బి) అవ్యయం
సి) క్రియ
డి) సర్వనామం

34. దీపము + ఉన్న కలిపి రాసినప్పుడు ఏర్పడే పదం [ ]

ఎ) దీపమన్న
బి) దీపమిన్న
సి) దేపమొన్న
డి) దీపమున్న

[ Contd... 3rd

35. "డొక్కలెండిపోయిన" పదాన్ని విడదీసి రాయండి. [ ]

ఎ) డొక్క + లెండిపోయిన బి) డొక్కలు + ఎండిపోయిన

సి) డొక్కలెండి + పోయిన డి) డొక్క + పోయిన

36. క్రింది వానిలో ద్వంద్వ సమాస పదాన్ని గుర్తించండి [ ]

ఎ) సూర్యచంద్రులు బి) సరస్వతి మందిరం

సి) శివాలయం డి) విద్యార్థి

37. మాధవి పూజ <u>కొరకు</u> పూలను కోసుకొచ్చింది. ఏ విభక్తి గుర్తించండి. [ ]

ఎ) ప్రథమా విభక్తి బి) ద్వితీయా విభక్తి

సి) తృతీయా విభక్తి డి) చతుర్థీ విభక్తి

38. "సరళాలు" గుర్తించండి [ ]

ఎ) కచటతప బి) గజడదబ

సి) శషసహ డి) యరలవ

39. గాలిని బయటికి ఊదుతూ పలికే అక్షరాలు ఊష్మాలు వీటిలో ఊష్మాలను గుర్తించండి [ ]

ఎ) కచటతప బి) గజడదబ

సి) శషసహ డి) యరలవ

40. "ప" వర్గంకు చెందిన అక్షరాన్ని గుర్తించండి. [ ]

ఎ) చ బి) గ సి) బ డి) న

41. **హితము** **(సొంత వాక్యం రాయండి)**

---

42. **ధరణి** **(సొంత వాక్యం రాయండి)**

---

43. **పోరాటం** **(సొంత వాక్యం రాయండి)**

---